# బొమ్మల గురించి బాపు

'నవరసాలను చిత్రాలుగా మలచడానికి నాకు అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ప్రజలు, కళాకారులు ఈ బొమ్మల్ని మెచ్చుకుంటున్నారంటే అందుకు ప్రధాన కారకులు నూతన ప్రసాద్‌గారే.

దీనికి సరంజామా అంతా ప్రసాద్‌గారే సమకూర్చారు. వెంపటి చినసత్యం గారి శిష్యురాళ్లతో హావభావాల్ని ప్రదర్శింపజేసి, వాటిని ఫోటోలు తీసి నాకు పంపించారు. ముళ్లపూడి వెంకటరమణ కూడా ఈ విషయంలో నాకు సహాయం చేశారు.

నూతన్‌ప్రసాద్ నేను దర్శకత్వం వహించిన 'అందాలరాముడు' చిత్రం ద్వారా చిత్ర పరిశ్రమకు పరిచయం అయ్యారు. నా దర్శకత్వంలో ఆయన ముత్యాల ముగ్గు, కలియుగ రావణాసురుడు, రాజాధిరాజు మొదలైన చిత్రాలలో పనిచేశారు.

ఆయనకి అంత యాక్సిడెంట్ అయినా కూడా అతనిలో ధైర్యం చెక్కు చెదరలేదు. ఆత్మవిశ్వాసం తగ్గలేదు. నిజంగా అలాంటి ధైర్యస్థుడిని నేను చూడలేదు.

నూతన్‌ప్రసాద్‌కు ఈ ఆలోచన ఎందుకొచ్చిందో కానీ, నవరసాల్ని నాతో గీయించారు. అది నాకెంతో సంతోషంగా వుంది.

ఇటీవలే నేను రవీంద్రభారతికి వెళ్లి అక్కడ వుంచిన నవరసాల బొమ్మలను చూశాను. ఆ బొమ్మలు బాగున్నాయని మెచ్చుకుంటున్నారంటే అదంతా నూతన్ ప్రసాద్‌కే చెందుతుంది. అతనికి నా పట్ల అభిమానం, ప్రేమ, అంతకుమించి నాపై భగవంతునికున్న దయ. నేను నిమిత్తమాత్రుడిని.'